నగరపాలక కార్యాలయంలో

## ప్రజావాణి కార్యక్రమం




3

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 10 డిసెంబర్ 2024



## వందేళ్లయినా చెక్కుచెదరని

# గంధర్వమహల్







**ఆ పదార్థాలతో నిర్మించడమే కారణమా?**

**వందేళ్లవుతున్నా వన్నె తగ్గని గంధర్వ మహల్ వైభవం**

**గానుగ సున్నం, కోడిగుడ్ల సొనతో తయారు చేసిన మిశ్రమంతో మహల్ నిర్మాణం**

రాజులు, జమీందారులు పోయారు. రాజ్యాలు పోయాయి. కానీ వారు నిర్మించిన కట్టడాలు మాత్రం చరిత్రకు సజీవ సాక్ష్యంలా నిలుస్తున్నాయి. 100 ఏళ్లు అవుతున్నా నేటికి చెక్కుచెదరకుండా 25కు పైగా గదులతో టేకు స్తంభాలు, పురాతన వస్తువులు, అలనాటి విద్యుద్దీపాలతో కూడిన భవనం ఇప్పుడు పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది. - మిగతా3లో

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

భారతదేశ ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను పంచుకున్నారు.




## మధిరలో మట్టిదందా

మొన్నటిదాకా ఇసుక దందా ఉందని భయపడ్డ అధికారులు మళ్లీ ఇంకొక్క దందా కి దారితిస్తున్న ఎండపల్లి గుట్ట ప్రాంతం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉంటుంది. ఇక్కడి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోనే ఆంధ్రా ప్రాంత గ్రామాలున్నాయి. ఈ మట్టిని ఆంధ్రాలోని పలుప్రాంతాలకు తరలించి ఆ మ్ముతున్నారు.









## వందేళ్లయినా చెక్కుచెదరని గంధర్వమహల్

-మొదటిపేజీ తరువాయి

దానిపేరే గంధర్వ మహాల్?. ఇంతకీ దీనిని ఎవరు నిర్మించారు? మరి ఆ భవనం విశేషాలేంటో ఓసారి చూద్దామా?

సెంట్రల్ హాల్‌లో ఇనుప గడ్డర్లతో సీలింగ్

నూరేళ్లయినా వన్నె తరగని గంధర్వమహాల్ : ఆంధ్రప్రదేశ్?లోని పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలోని 100 ఏళ్ల కాలం నాటి గంధర్వమహాల్ ఇప్పటికీ వన్నె తగ్గకుండా కాంతులీనుతోంది. ఈ మహాల్? ఉత్తర భారత నిర్మాణ శైలిని పోలి ఉంటుంది. దీన్ని 50 సెంట్ల విస్తీర్ణంలో అప్పటి జమీందారు గొడవర్తి నాగేశ్వరరావు అభిరుచికి ప్రతీకగా నిర్మించారు. 1918లో ఈ భవన నిర్మాణ పనులు మొదలు పెట్టి 1924లో పూర్తి చేశారు. గానుగ సున్నం, కోడిగుడ్ల సొనతో తయారు చేసిన మిశ్రమంతో ఈ మహాల్?ను నిర్మించడం వల్ల నేటికీ చెక్కుచెదరలేదు.

మహల్‌లో 25కు పైగా గదులు : ఇందులో 25కు పైగా గదులు ఉన్నాయి. ఇక్కడి సెంట్రల్?హాల్?లోని పియానోకు 1885లో లండన్‌లో నిర్వహించినటువంటి పురావస్తు ఎగ్జిబిషన్?లో రజత పతకం దక్కింది. భవనానికి 100 ఏళ్లు పూర్తి కాగా, మరమ్మతులు చేయించి చేయించి ముస్తాబు చేయించారు. తాతయ్య జ్ఞాపకాలకు గుర్తుగా పురాతన సంపదను కాపాడతామని గొడవర్తి నాగేశ్వరరావు మనవడు శ్రీరాములు చెబుతున్నారు.

## ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్**

**పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారులకు న్యాయం జరగాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆకాంక్షించారు. పెద్దపల్లి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఉద్యమ కళాకారులకు, ఇంటి స్థలాలు, రూ. 25 వేల పెన్షన్, బస్సు పాస్, హెల్త్ కార్డ్ తోపాటు జార్ఖండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా అన్ని సంక్షేమ పథకాలలో 20 శాతం వాటా ఇస్తామని చెప్పినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు డబ్బేట చంద్రకళ, తాడూరి శ్రీమాన్, రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, రాష్ట్ర సెక్రటరీ బింగి రాజు, పెద్దపల్లి ఉపాధ్యక్షులు మంద భాస్కర్ యాదవ్, మూల మల్లేశం, చింతకుంట వెంకటరెడ్డి, చర్లపల్లి సురేష్, గోష్కుల రమేష్, కళా విభాగం జిల్లా అధ్యక్షులు తూండ్ల రాజయ్య, దుబాసి శ్రీనివాస్, బందరు సంపత్, తూముల నంబారావు, శ్రీనివాస్, బూర్ల ధనంజయ్, కల్వల తిరుపతి, దామ సదయ్య, తిరుపతి, సదానందం, తిరుపతి, చంటి నర్సక్క, కర్నాటి సీతక్క, లలితా ఠాగూర్, జ్యోతి ఠాగూర్, బోరగాని విద్యాసాగర్, రూప ఠాగూర్, గుజ్జుల పద్మ, రౌతు సందీప్, సంజయ్, అజయ్ కుమార్, మల్లేశం, కల్వల రవీందర్, అడ్లూరి హరిత, కలవల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హామీల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

**సంగారెడ్డి :** సంగారెడ్డి లో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో స్థానిక. ఆర్ అండ్ బి అతిథి గ్రుహం లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి.

జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు అన్ని వర్గాల సమక్షం లో ఘనంగా నిర్వహించాం. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే నాయకత్వం లో శాసన సభ ఎన్నికల సమయం లో ఇచ్చిన ఆరు గ్యారంటీ ల అమలుకు కట్టుబడి ఉన్నాం. . సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మాటలు విశ్వసించి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి కట్టబెట్టారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఏడాది పూర్తయ్యింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుండే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అయ్యిందని అన్నారు. మరో హామీ రైతు రుణ మాఫీ సైతం దాదాపుగా పూర్తయ్యింది.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కాంగ్రెస్ పార్టీ లీడర్ సెల్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.**

**రామగుండం :** గోదావరిఖనిలోని స్థానిక కోర్టు ఆవరణంలో సోనియా గాంధీ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ లీడర్ చైర్మన్ కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో మున్సిప్ కోర్టు ముందు కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా చేయడం జరిగింది లీగల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ మరియు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్ మరియు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గడమల్ల వరలక్ష్మి సోనియా గాంధీ జన్మదిన కేక వారి చేతుల మీదుగా కట్ చేసి అనంతరం వారు మాట్లాడుతూ.... నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను తీర్చిన గొప్ప నాయకురాలు రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరగవుతుందని తెలిసి కూడా తెలంగాణకు ఇచ్చిన ఆమె గొప్పతనాన్ని చాటుకున్న గొప్ప నాయకురాలు అని ఆమె ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్



సింగ్ మంత్రి శ్రీధర్ బాబు గారి సహకారంతో రామగుండం కరీంనగర్ వరంగల్ లాగా సిటీల అభివృద్ధి ఇస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జవ్వడి శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్ ముష్క రవికుమార్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు మాదాసి శ్రీనివాస్, పాత అశోక్, దేశెట్టి అంజయ్య, గొటో నరేష్ ,అరుణ్, జగిరి రాజయ్య, నూనె సత్యనారాయణ, ప్రకాష్, 50 మంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## తాగు నీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి జూపల్లి

**వనపర్తి :** జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణం జంగాలగుట్టలో అమృత్ స్కీం పథకం ద్వారా తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేసారు. పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి , వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి , డిసిసిబి : చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మరియు వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య స్థానిక కౌన్సిలర్ విభూతి నారాయణ మున్సిపల్ కౌన్సిలర్స్ బ్రహ్మం చారి నక్క రాములు జంపన్న వినోద్ భువనేశ్వరి శ్యామ్ సత్యమ్మ శరవంద సుమిత్ర యాదగిరి జయసుధ మధు గౌడ్ జంపన్న చంద్రకళ ఎల్ఐసి



కృష్ణ భాష నాయక్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 82ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో.. ఘనంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిన తల్లి అంటూ.. నేతల శుభాకాంక్షలు**

**ఖమ్మం:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 78వ జన్మదినోత్సవాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును.. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కట్ చేశారు. అనంతరం పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ..60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియమ్మ ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా తల్లి పాత్ర పోషించారని గుర్తు చేశారు. అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడూ సోనియమ్మకు తెలంగాణ అంటే ప్రత్యేక అభిమానమని, అంతకుమించిన అనుబంధమని అన్నారు. ఆవిడ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ పార్టీ నాయకులు, శ్రేణులంతా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు మిక్కిలినేని నరేందర్, మందడపు మనోహర్, తాళ్లూరి రాము, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, లింగాల రవికుమార్, ఎయిర్టెల్ నరసింహారావు, జిల్లా సాంస్కృతిక విభాగ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువు ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**ఉన్నత విద్య కోసం బాలికలు దరఖాస్తు సమర్పించాలి**

**జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ**

**మంథని :** చదువుకొనడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చుని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం పెద్దపల్లి ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ విద్యా వలన కలిగే ప్రయోజనాలను గురించి విద్యార్థులకు వివరించారు. మంథని మండలంలోని వివిధ గ్రామాలలో మధ్యలో చదువు ఆపేసిన ఉత్సాహవంతులైన మహిళా విద్యార్థినిల నుండి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ కొరకై దరఖాస్తులను స్వీకరించడం జరిగింది,

# మధిరలో మట్టిదందా



ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

మొన్నటిదాకా ఇసుక దందా ఉందని భయపడ్డ అధికారులు మళ్లీ ఇంకొక్క దందా కి దారితిస్తున్న ఎండపల్లి గుట్ట ప్రాంతం ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉంటుంది. ఇక్కడి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోనే ఆంధ్రా ప్రాంత గ్రామాలున్నాయి. ఈ మట్టిని ఆంధ్రాలోని పలుప్రాంతాలకు తరలించి ఆ మ్ముతున్నారు. అలాగే మధిర పట్టణంలో కూడా విక్రయిస్తు న్నారు. టిప్పుకు రూ. 8వేల చొప్పున మట్టిని ఆ మ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక రైతులు కొంతమంది అదేమిటని ప్రశ్నిస్తే రోడ్ల నిర్మాణాలకు మట్టిని తరలిస్తున్నామని సమాధానమిస్తున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండపల్లి గుట్ట ఉత్తరభాగం వైపు భారీ ఎత్తున గతంలో ఎన్నడూలేనివిధంగా మట్టి తవ్వకాలు జరిగాయి. ఎండపల్లి గుట్టలో మట్టి తవ్వకాలు చేస్తున్న ఎక్స్వేటర్ దృశ్యం హద్దులు దాటి తవ్వకాలు... ఎండపల్లి గుట్టలో హద్దులు దాటి ఇతర ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్నారు. సామాన్యుడు ట్రక్కు మట్టిని సొంతింటికి అవసరాలకు తీసుకుంటేనే నానా ఇబ్బందులు పెట్టే అధికారులు కనీసం మట్టి తవ్వకా లపై సరైన పర్యవేక్షణ చేయకపోవడంతో పెద్ద ఎత్తున అక్రమంగా మట్టి తరలివెళ్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి సమ యాల్లోనైతే పెద్ద సంఖ్యలో టిప్పర్లలో ఆంధ్రా ప్రాంతానికి చెందిన గంపలగూడెం, తిరువూరు. మండలాలకు మట్టి తరలివెళ్లిందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మట్టిని తరలిస్తున్న అక్రమార్కులను కట్టడి చేయాలని స్థానికులు,కోరుతున్నారు.

## ప్రజా పక్షాన ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాం



ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ హామీలు అమలు చేయాలి రెండు లక్షల రుణమాఫీ అర్హులందరికీ పూర్తిగా చేయాలి ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ అందించాలి ఎండపల్లి గుట్ట నుండి అక్రమంగా చేస్తున్న మట్టి తవ్వకాలను నిలిపివేయాలి వంద పడకల ఆసుపత్రిని తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తేవాలి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై త్వరితగతిన చర్యలు చేపట్టాలి మధిర బోనకల్ మండల కేంద్రాలలో రైల్వే అండర్ పాస్ నిర్మాణాలు చేపట్టాలి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి సారించాలి రైతు రుణమాఫీ పై రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో ఉద్యమ కార్యచరణ ప్రజా సమస్యలపై పోరాటాలకు గత ప్రజా ప్రతినిధులు నాయకుల స్ఫూర్తితో వామపక్ష ఉద్యమ పోరాటాలకు సిద్ధం విలేకరుల సమావేశంలో మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు.

## సిరిపురంలో రెచ్చిపోతున్న చిల్లర దొంగలు



మధిర ప్రజా జ్యోతి

మధిర మండలం సిరిపురం గ్రామంలోని పెట్రోల్ బంకు వద్ద గల సాతుపాటి లక్ష్మి అనే మహిళ యొక్క చిల్లర వ్యాపారం బడ్డీ కొట్టును, అర్ధరాత్రి దొంగలు తలుపు తాళాలు పగులగొట్టి , లోపల ఉన్న డబ్బులు మరియు తన అమ్ముకునే సరుకులు దొంగలు ఎత్తుకెళ్లారు. లోపల ఉన్న కూల్ డ్రింక్ ఫ్రిడ్జ్ ను పగలగొట్టారు . బతుకు తెరువు కోసం చిన్న బడ్డీ కొట్టు వ్యాపారం చేసుకుంటున్న తన షాపులో దొంగతనం జరగడంతో సదరు మహిళ ఆవేదన చెందుతుంది. గతంలో కూడా గ్రామంలో ఇలాంటి చిల్లర దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. పోలీసు వారు ఈ దొంగతనాలపై నిగా పెట్టి దొంగతనాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విశ్వధర్మక్షేత్రానికి రు..లక్ష వితరణ



సత్తుపల్లి డిసెంబర్9 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న,శ్రీ విశ్వధర్మక్షేత్ర శివాలయం అభివృద్ధికి సత్తుపల్లి పట్టణానికి చెందిన తుమ్మూరి శ్రీనివాసరావు స్మిత దంపతులు కుమారుడు,కుమార్తె రాహుల్,వీణసాహితి వారి ఆధ్వర్యంలో రూ..1,00,116 రూపాయలను ఆలయ నిర్వాహకులు వెల్లటూరి ప్రసాదాచార్యులకు అందించారు. అదేవిధంగా నాగులువంచ మారేశ్వరరావు శైలజ దంపతులు 600 గ్రాముల వెండి ప్లేట్ స్వామివారి పూజకు వితరణగా అందజేశారు.

## నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

చంద్రుగొండ మండలం బీఆర్ఎస్ నాయకుడు దారా రత్నాకర్ రావు కుమార్తె వివాహ రిసెప్షన్ ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష మాజీ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ రిసెప్షన్ వేడుకకు పలువురు జిల్లా నాయకులు, ప్రముఖులు, స్నేహితులు, బంధువులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## అభివృద్ధి,సంక్షేమాలు ప్రతిపక్షాలకు కనపడటం లేదా..ఎంఎల్ఏ మట్టా

-అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే...మట్టా రాగమయి

సత్తుపల్లి డిసెంబర్9 ప్రజా జ్యోతి.



అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రతిపక్షాలు నిరాశగా ఉన్నారు,వారికి అభివృద్ధి సంక్షేమాలు కనబడటం లేదా అని ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది లోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు,పేద ప్రజలకు అందిస్తుంటే ప్రతిపక్షాలు కళ్ళు ఉండి చూడలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ,ఉచిత విద్యుత్, ఉచిత ప్రయాణం,రైతు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు బోనస్,500 కే గ్యాస్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, వంటి బృహత్తర పథకాలతో అభివృద్ధి పథంలో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ముందుకు నడిపిస్తుంటే, ప్రతిపక్షాలు నిరాశగా ఉన్నారని,ఎందుకు ఇంత అభివృద్ధి చేస్తున్నా ,వారికి కనపడటం లేదని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో ఎంత అభివృద్ధి చేసిన ఘనత ఏ ఒక్క పార్టీ కూడా లేదని, ప్రతిపక్షాలు ఒకసారి గమనించుకోవాలని హెచ్చరించారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి డిసెంబర్9 ప్రజా జ్యోతి.**

భారతదేశ ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ముందంజలో నడిపిస్తూ,అనేక సూచనలు సలహాలతో ఉన్నత స్థాయికి తీసుకెళుతున్నారని, అనేకసార్లు లోక్ సభ స్థానం నుంచి గెలుపొందారని, ఏఐసీసీ అధ్యక్షురాలుగా నాలుగు సార్లు ఎన్నిక కావడం 125 సంవత్సరాల చరిత్ర సృష్టించిన సోనియా గాంధీ అన్నారు. వారి జీవితాలు రాజకీయం కోసమే అంకితం చేసే కుటుంబము అని, ఆమె 1998 వ సంవత్సరం ఏఐసిసి బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. ప్రజాసేవ తప్ప స్వార్థానికి చోటు లేని ఆ కుటుంబం అని కొనియాడారు. ఆమె జన్మదిన సందర్భంగా హాస్పిటల్ లోని మాతా శిశు వార్డు,ఇంకా పలు వార్డుల్లో రోగులకు,బాలింతలకు పాలు,పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల,పట్టణ అధ్యక్షులు శివవేణు,గాదె చెన్నారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, రఫీ,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,యూనిస్, వంగరి రాకేష్,గంద్ర విజయ





సారధి రెడ్డి,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, కొప్పుల నరేందర్ రెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, గణేష్, కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు,మట్టాయువసేన సభ్యులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోయచలక లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రజా జ్యోతి ఆర్సీ మధిర**

కోయచలక గ్రామంలో సోనియా గాంధీ గారి 78వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ మండల నాయకులు మాదంశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో గ్రామ శాఖ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ జిల్లా నాయకులు మానుకొండ రాధాకిషోర్ గపాల్గొన్నారు. మానుకొండ రాధాకిషోర్ గారు మాట్లాడుతూ పదేళ్ల పోరాట ఫలితమే నేటి ఈ ప్రజా పరిపాలన, అని అన్నారు, పది ఏళ్ళు గా ఈ గ్రామ శాఖతో నాకు సంబంధం ఉందని, పార్టీ కష్టకాలంలో, హనుమంతరావు గారు, ముత్తయ్య గారు, సీతారాములు గారు అండగా నిలిచారని అన్నారు, అదే విధంగా కొత్తగా వచ్చిన నాయకులు, పాత నాయకులు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. మాధంశెట్టి హనుమంతరావు, మాట్లాడుతూఈ 10 ఏళ్లు లో కాంగ్రెస్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎప్పటికప్పుడు విజయం సాధించాము... అవసరానికి ఎంతోమంది పార్టీలు మారారు కానీ మేం మాత్రం పార్టీని అంటిపెట్టుకొని రాధా కిషోర్ అనుచరులుగా అలానే ఉన్నామని హనుమంతరావు గారు అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంప్రసాద్ , మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణ, మండల నాయకులు చెరుకూరి ముత్తయ్య , గ్రామ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు , వివిధ గ్రామాల నుంచి, పార్టీ అధ్యక్ష సెక్రటరీలు, నాయకులు మాజీ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.






# ఎస్ఎస్ఏ ఉద్యోగులకు టీపీటీఎఫ్ సంఘీభావం



**పాలేరు డిసెంబర్09 ప్రజా జ్యోతి**

నేటినుంచి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెకు దిగుతున్నందున వారికి టీపీటీఎఫ్ మండల శాఖ సంఘీభావం తెలిపింది. సోమవారం కేజీబీవీ, ఎమ్మార్సీ కార్యాలయాలకు వెళ్లి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యమానికి ఎల్లప్పుడు మద్దతు ఉంటుందని ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు మల్లయ్య మాట్లాడుతూ..సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విభాగంలో సుమారుగా 19,360 మంది



ఉద్యోగులు పనిచేస్తురన్నారు. ఉద్యోగులు ఏళ్ళ తరబడి పనిచేస్తున్నప్పటికీ, పనికి తగిన వేతనం లభించడం లేదు, ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసును వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, మినిమం టైం స్కేలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు నరసింహారావు ,భాస్కర్ ,మండల ప్రధాన కార్యదర్శి భద్రు, మండల బాధ్యులు మదనాచారి,యాకయ్య పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై మధిర టౌన్ పోలీసుల దాడి



**ప్రజా జ్యోతి ఆర్సీ మధిర**

మధిర పట్టణంలోని ఇల్లూరు గ్రామ శివారులో సుబాబుల తోటలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై మధిర పట్టణ పోలీసులు రైడ్ చేయగా 5 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 6330/- రూపాయలు, 10 మొబైల్ ఫోన్లు, 5 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. మధిర పట్టణ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. పేకాట ఆడి పట్టుబడిన న వ్యక్తులు

కర్ర సాంబశివరావు,అద్దంకి పూర్ణయ్య, కోటా కిరణ్,పసందుల బ్రహ్మం,పత్తిపాక స్వామి,పిల్లి రాము మరికొందరు వ్యక్తులు పట్టు పడకుండా పారిపోయారు. పారిపోయిన వ్యక్తుల పేర్లు వినుకొండ కృష్ణ,మైకెల్ ,నాని మహదేవపురం ,మధు జొన్నలగడ్డ, సాయిబు మల్లారం ఈ వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మధిర పట్టణ ప్రజలకు తెలియజేయునది గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే 8712659159 కు సమాచారం అందించాలని తెలియ చేస్తున్నాం.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.


# తాజా మాజీ సర్పంచులు తలపెట్టిన చలో అసెంబ్లీ ముందస్తు అరెస్టు



**రఘునాధపాలెం ప్రజా జ్యోతి**

రఘునాధపాలెం మండలం సర్పంచులు బయలుదేరి హైద్రాబాద్ వెళు ్తచుండగా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించటం జరిగింది. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి గ్రామ అభివృద్ధికి తోడ్పడి గ్రామానికి పెద్ద పాలేరు లెక్క పనిచేసి ప్రభుత్వ టార్గెట్స్ ని పూర్తి చేసి తెలంగాణకు జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చే విధంగా పనిచేసి గ్రామాలకు అవార్డులును అందుకొని పనిచేసిన సర్పంచ్ల యొక్క పెండింగ్ బిల్లులు గురించి అడగ టానికి వెళ్తుండగా అడ్డుకొని నిర్బంధించి రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగినది .అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి చేసిన పనులు బిల్లులు రాక కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది.ప్రభుత్వాలు మారుతున్నాయి ,సంవత్సరాలు గడుస్తున్నాయి ,సర్పంచులు పదవి కాలం అయిపోయి రేపు ఫిబ్రవరి ఫస్ట్ తారీఖు నకు సంవత్సరంఅవుతున్నబిల్లులు చెల్లించక పొగ గ్రామానికి ప్రథమ పౌరుడన్న గౌరవం లేకుండా ముందస్తు అరెస్టులు చేయటం ఎంత వరకు న్యాయం అని డిమాండ్ చేస్తున్నాం .ప్రజాపాలన అని చెప్పి నిరంకుశ పాలన నడిపిస్తున్న పెద్దలు కు రాబోయే రోజుల్లో అంతకంతకూ మూల్యం చెల్లించు కొక తప్పదు. ఈ కార్యక్రమంలో మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు మాదంశెట్టి హరి ప్రసాద్.( కోయచలక సర్పంచ్) రేగుల చలక సర్పంచ్ కొర్లపాటి రామారావు, వేపకుంట్ల సర్పంచ్ దారాశ్యామ్ సుందర్ ,జింకల తండా సర్పంచ్ మోతిలాల్,భావోజీ తండా సర్పంచ్ పాండు ,పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ కంపతి లలితా రవి, సర్పంచులను ముందస్తు అరెస్టు చేయడం జరిగినది.

# నగరపాలక కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మున్సిపల్ కమిషనర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో శానిటేషన్ టౌన్ ప్లానింగ్ రెవెన్యూ సంబంధిత అర్జీలు ఎక్కువగా రాగ సంబంధిత అధికారులకు అందజేసి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా ఫీల్డ్ విజిట్ చేసి అట్టి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. బీసీ కాలనీకి చెందిన అర్జీదారులు ఒకరు మా ఇంటి నెంబర్ తప్పు ఉన్నదని అది మార్చాలని అర్జీ పెట్టగా సంబంధిత ఆర్ఐ కి ఇచ్చి అది ఇప్పుడే పరిష్కారమయ్యేలా చూడాలని అన్నారు రాపర్తి నగర్ లో ఒకరు తమ అమ్మ పేరు మీద ఇంటి నెంబర్ ని తమ పేరు మీదకి మార్చాలని అర్జీ పెట్టగా సంబంధిత ఆర్ ఐ కి ఇచ్చి ఆదిదాన్ని ఇంటికి వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి అది మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సానిటేషన్ సంబంధించిన కంప్లైంట్స్ అన్ని ఏఎంసీ కి అందజేసి సానిటరీ సూపర్వైజర్, ఏఎంసి వాటిని అన్నిటిని త్వరగా పరిష్కరించాలని అన్నారు నాలుగో డివిజన్లో తమ ఇంటి ఆవరణలో గుంటలో నీరు ఆగి అవి పోయేటందుకు వీలు లేకుండా ఉన్నది అని చెప్పగా సానిటరీ సూపర్వైజర్ గారికి అవి తక్షణమే సక్కింగ్ మిషన్ ద్వారా నీరు తొలగించాలని అన్నారు అంతే ఎన్ఎస్పి కోటర్స్ పక్కన పిచ్చి మొక్కలు మొలిచి ఉన్నాయి అవి తొలగించాలని అర్జీ పెట్టగా అట్టి ఫ్లాట్ యజమానికి నోటీసులు ఇచ్చి ఆ పిచ్చి మొక్కల నీ చెత్తని తొలగించాలని తొలగించిన తర్వాత ఎంత అయితే ఖర్చు అయిందో అంత ఫ్లాట్ యజమానికి ఫైన్ విధించాలని సానిటరీ సూపర్వైజర్ తో చెప్పారు ప్రకాష్ నగర్ కి చెందిన దివ్యాంగులు ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూడాలని అర్జీ పెట్టగా అర్హులందరికీ అందేలా చూస్తామని హామీ ఇవ్వడం జరిగినది. వరద బాధితులు కంప్లైంట్స్ వస్తున్నందున అవి త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని ఫస్ట్ మరియు సెకండ్ సర్వే జరిగిన తర్వాత కూడా ఎవరెవరికి డబ్బులు పడలేదు వాటిని సపరేట్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సంబంధిత అధికారులు ఆదేశించారు.

# మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజా జ్యోతి మధిర






ఈరోజు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర టౌన్, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు కాంగ్రెస్ పార్టీ మండల మధిర మండల అధ్యక్షులు సురంశెట్టి కిషోర్ మధిర పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో, ఇక్కడ ప్రజలతో సోనియాగాంధీది విడదీయలేని అనుబంధం అన్నారు. 60 ఏళ్ల పోరాటాన్ని గౌరవించి, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి, మన దశాబ్దాల కలను నిజం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, సోనియా గాంధీ ఆదేశానుసారం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. అంతేగాక నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించామని, రైతన్నలను రుణ విముక్తులు చేశామని అన్నారు. ఇక సోనియాగాంధీ జన్మదినము తెలంగాణ ప్రజలకు పండగ రోజు అని, సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తుమటి నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, నిడమానూరి వంశీ కృష్ణ, బొమ్మ కంటి హరిబాబు మండల ఐఎన్టీయూసీ అధ్యక్షులు కోరంపల్లి చంటి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ వెంకట రమణా నాయక్ సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీను మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఫయాజ్ పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు షేక్ బాజీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు లిబొల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు, కోట నాగరాజు, బండారి నరసింహారావు, మోదుగబాబు, మైలవరపు చక్రి, కోటా డేవిడ్, రామారావు యూత్ కాంగ్రెస్ నాయకులు పోచెపల్లి సురేష్ సాలిక సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తేపరపు సంగయ్య, సూర్యదేవర కోటేశ్వరరావు, సంపసాల రామకృష్ణ, ఆవుల శీను, జాకీర్ హుస్సేన్, కర్నాటి శీను, గౌసిద్దీన్, ఎండి రహీం మొండెం వెంకన్న, గొల్లమందల శీను,గుండా వీరారెడ్డి, బహటం శ్రీనివాసరాజు,మైలవరపు లక్ష్మి, మొదలగువారి పాల్గొన్నారు

# యస్.బి.ఐ.టి. లో ఘనంగా మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ప్రతి వ్యక్తి వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్థిక వ్యవహారాలపై ప్రణాళిక లేకపోవటం వల్ల ఎందరో ఉద్యోగస్తులు కూడా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు అభిప్రాయపడ్డారు. మేనేజ్ మెంట్ విద్యార్థులుగా ఆర్థిక సంబందమైన వ్యవహారాలపై నిర్దిష్ట వైకరి కలిగి ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ విద్యతో పాటు మేనేజ్మెంట్ కోర్సులకు కూడా డిమాండ్ ఉందని, హెచ్.ఆర్, మార్కెటింగ్, ఫైనాన్స్ రంగాలలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఉద్యోగ అవకాశాలతో పాటు బ్యాంకింగ్ మరియు వ్యాపార రంగాలలో సైతం మేనేజ్మెంట్ విద్యార్థుల కొరత ఉందని, సరైన ప్రణాళిక కలిగి ఉంటే అవకాశాలు వాటంతట అవే దరిచేరతాయని సూచించారు. తమ కళాశాలలో మేనేజ్మెంట్ కోర్సులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, 'కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణను ఇస్తూ టీమ్ లీడర్స్ గా ఎదిగేందుకు తర్ఫీదును ఇస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్మెడల్ సాధించారని వారు గుర్తు చేసారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యమ్.బి.ఏ. విభాగ అధిపతి డా? పి. రామకృష్ణ,కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డాఎ జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సంజీవరెడ్డి భవన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ 60 ఏళ్ల తెలంగాణ స్వప్నాన్ని సహకారం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తదనంతరం కేక్ కట్ చేసి,స్వీట్స్ తినిపించుకుంటూ బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేశా రు అనంతరం తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినోత్సవము పురస్కరించుకొని ఖమ్మం నగరం లోని అన్నం సేవా ఫౌండేషన్, అనాథల శరణాలయం నందు సుమారు 300 మంది వృద్ధులకు అనాథలకు వికలాంగులకు మతిస్థిమితం కోల్పోయిన కి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సోనియా గాంధీ ఆనాడు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణం తర్వాత చిన్న పిల్లలను వేసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ దేశానికి సేవ చేసిన సుస్థిర భారత నిర్మాణానికి పాటుపడుతూ, 60 ఏళ్ల నుంచి తెలంగాణ ఉద్యమం నడుస్తుంది అనేకమంది బలిదానాలు అది చూసి భరించలేక పార్లమెంట్లో తెలంగాణ బిల్లును పాస్ చేసి నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డల ఆకాంక్షను స్వప్నం చేసిన సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను... ఈ కార్యక్రమంలో పాటు జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపాటి వెంకయ్య, టీపీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, తేజావత్ హుస్సేన్, జిల్లా వై ఎన్ టి యు సి , మహిళా, మైనారిటీ, కిసాన్,సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, జిల్లా ఐ ఎన్ టి యు సి ,ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు ఎండీ వై పాషా, గజ్జి సూర్యనారాయణ, మద్దినేని రమేష్, రఘునాధపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుల బాలాజి నాయక్, నగర ఓబీసీ ,మైనారిటీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, ఫజల్ , సంపటం నరసింహారావు, ఎండి మహమూద్, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవి కుమార్, జహీర్ భాయ్, కమతం రామక్రిష్ణ, గంగరాజు యాదవ్, రామూర్తి నాయక్,పాషా, సురేష్ నాయక్, నగేష్,అబ్దుల్ అహాద్, ఆలె సాయికిరణ్, అంజనీ కుమార్, బచ్చలికూర నాగరాజు, చల్లా ప్రతిభారెడ్డీ, సుగుణ,భవాని, చంద్రకళ, బోయిన వేణు, యాసబోయిన శ్రీశైలం, రమణ, కోలిపొంగు రమేష్, విప్లవ కుమార్,నాగరాజు, పర్వత శ్రీనివాస్, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పొట్లకాయల వెంకటేశ్వర్లుకు నివాళులర్పించిన

**- మున్నూరు కాపు సంఘ నాయకులు.**



**కారేపల్లి, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన పొట్లకాయల వెంకటేశ్వర్లు( చిన్ని) ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. ఆయన దశదిన కార్యక్రమాలు సోమవారం గేట్ కారేపల్లిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి మండలం మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు గమ్మిడి నరసింహారావు, కోశాధికారి వాకాటి సురేషు, మున్నూరు కాపు సంఘ పెద్దలు కే. నరేంద్ర, పొట్లకాయల రమేష్ ,నూకల శ్రీధర్, నూకల నగేష్, నూకల సతీష్, బండి ఎంకన్న, కంచి సాయి తదితరులు హాజరై వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు కుటుంబానికి మండల మున్నూరు కాపు సంఘం ఎల్లవేలల అండగా ఉంటారని వారు హామీ ఇచ్చారు.

# యువకులకు క్రీడా సామాగ్రి వితరణ చేసిన ఎస్.కె గౌసుద్దీన్



**కారేపల్లి, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల పెద్దమ్మ గడ్డ బజార్ కు చెందిన పలువురు యువకులకు సోమవారం బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ ఆరు వేల రూపాయల విలువైన షటిల్ కిట్లు, బ్యాట్లు, క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ,శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, అందుకే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని అందజేశానన్నారు. తమపై అభిమానంతో క్రీడా సామాగ్రి అందజేసిన షేక్ గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి కలియుల్లా ఖాన్, సద్దాం హుస్సేన్, అబ్దుల్ వహీద్, తురక రవి, పెద్ద చెరువు అధ్యక్షుడు తురుక సాంబ, మాజీ వార్డు నెంబర్ పాలిక రమేష్, సందీప్, ఐలయ్య ,ఫిరోజ్ ,పెద్దమ్మ గడ్డ బజార్ యువత తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై హింసను అరికట్టాలి. మహిళ సాధికారతకు చట్టం తేవాలిఐద్వా




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం డిసెంబర్ ,9,2024:-**

మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్టాండ్ నుండి జిల్లా పరిషత్ అంబేద్కర్ విగ్రహం వరకు డిమాండ్స్ తో ప్లే కార్డులు ప్రదర్శించి ఈరోజు ప్రదర్శన నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రదర్శన అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు రమణ అధ్యక్షతన జరిగిన సభలో ఐద్వారాష్ట ఉపాధ్యక్షులు బుగ్గ వీటి సరళా , ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ గారు మాట్లాడుతూ దేశంలో రోజు ఏదో ఒక మూల పసి వయసు నుంచి పండు ముసలి వరకు మహిళపై హింస ,అత్యాచారాలు, హత్యలు, జరుగుతున్నాయని అరికట్టాల్సిన పాలకులు భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన, పాలకులు ఎవరు మారినా, చట్టాలు ఎన్ని చేసినా అధికారం, డబ్బు ఉన్నవారికి చుట్టాలుగా మారాయని వారన్నారు. పాలకులు కళ్ళు ఉండి గుడ్డివారుగా నటిస్తున్నారని వారు విమర్శించారు. ఇంట, బయట, దోపిడీకి, హింసకు, గురవుతున్న మహిళలను, బాలికలను రక్షించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని మహిళా హక్కుల దినోత్సవం సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగం మహిళలకు ఆహార భద్రత కల్పించాలని ఆదేశించినా పాలకులకు చిత్తశుద్ధి లేక అమలు కావడం లేదన్నారు. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని అధికారంలోకి వచ్చిన బిజెపి పాలకులు. విపరీతంగా ధరలు పెంచి పేద మధ్య తరగతి ప్రజలను జిఎస్టి పన్ను విధించి దోచుకుంటున్నారని వారు విమర్శించారు . బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై హింస పెరుగుతున్న దాడులు జరుగుతున్న అరికట్టలేక దోషులనే కాపాడుతున్నారని వారన్నారు. నిచ్చెన మెట్ల మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయటమే స్త్రీ జాతిని వంటింటికి పరిమితం చేయటమే బిజెపి, ఆర్ఎస్ఎస్ ఉద్దేశము అన్నారు.ఆహార పదార్థాల ధరలు పెరిగి అనేక మంది పేద మహిళలు 40% రక్తహీనతతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బలమైనఆహార పదార్థాలు అందక పేద కుటుంబాల పిల్లల్లో ఎదుగుదల లేక బలహీనంగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలనుదృష్టిలో పెట్టుకొని ధరలను నియంత్రించాలని, 14 రకాలు నిత్యవసర వస్తువులను రేషన్ కార్డులపై పేదలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీ మహిళలకు బలమైన పౌష్టికాహారం అందించాలన్నారు. పెరుగుతున్న కూరగాయల ధరలతో పేద ,మధ్యతరగతి, కొనలేక, తినలేక, పౌష్టికాహారం లోపించి వ్యాధుల బారిన పడి వేలు, లక్షలు, ప్రైవేటు హాస్పటల్ ఖర్చులు భరిస్తున్నారని కుటుంబ ఆదాయం 50 ,60 శాతం వైద్య ఖర్చులకే పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వైద్యం ఖర్చులను ప్రభుత్వమే భరించాలని మహిళా సాధికారతకు 33% రిజర్వేషన్ చట్టసభల్లో ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై హింసకు కారణమైన మద్యం, డ్రగ్స్ ,పబ్బులను నియంత్రించాలన్నారు . రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ప్రతి నెలమహిళలకు 2500 ఇస్తామని వాగ్దానం అమలు చేయలేదన్నారు. సామాజిక పెన్షన్లు నాలుగు వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అమలు లేదన్నారు .అనేకమంది అర్హులైన వితంతువులు, వికలాంగులు ,పేదలు పెన్షన్కు దరఖాస్తు చేసి రాక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ నాగ సులోచన, పి ప్రభావతి, పెంట్యాల సుమతి, సంఘం జిల్లా నాయకురాలు జొన్నలగడ్డ సునీత,జి రజిత ,కె అమరావతి ,టి.కృష్ణవేణి ,ఎం పద్మ, అరుణ ,అమీన, బి అజిత, ఫరీదా, సునీత, టి.కృష్ణవేణి, కే ఉమావతి, మాదినేని లక్ష్మి, మచ్చ మనీ ,టి విజయ ,బి వెంకట్రావమ్మ , డి సుగుణమ్మ, కుమారి, ఎన్ పావని, బి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళకు 13 వేల రైళ్లు

**డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:**

మహా కుంభమేళాకు 13 వేల రైళ్లు నడపనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 3వేల ప్రత్యేక రైళ్లతో పాటు మొత్తంగా 13 వేల రైళ్లు నడపనున్నట్లు ప్రకటించారు. ప్రయాగరాజ్‌లో వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు కుంభమేళ జరగనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో దాదాపు 2 కోట్ల వరకు భక్తులు రైళ్ల ద్వారా కుంభమేళాకు చేరుకునే అవకాశం ఉండడంతో పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# తల్లాడలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**తల్లాడ, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):**

ఏఐసీసీ అగ్ర నేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం తల్లాడలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, రాయల రాము, దగ్గుల రఘుపతి రెడ్డి, బొడ్డు వెంకటేశ్వరరావు, మారెళ్ళ మల్లికార్జున రావు, గోవిందు శ్రీనివాసరావు, మూకర ప్రసాద్, బండి బాలశౌరి, కటికి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో కోటగిరి హితేష్



**తల్లాడ, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):**

త్రివేంద్రంలో జరిగిన యూ.టి. టీ జాతీయ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో తల్లాడ బాల భారతి విద్యాలయానికి చెందిన ప్రతిభావంతులైన యువ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు హితేష్ కోటగిరి భారత టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో 3వ ర్యాంక్ సాధించి విశేషమైన ఘనత సాధించాడు.ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ప్రధాన కార్యదర్శి వీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ హితేష్ సాధించిన ఘనత మాకు ఎంతో గర్వకారణమని, జిల్లాకే గర్వకారణంగా నిలిచిందని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ." ఇంతటి ఘన విజయం సాధించిన ఈ క్రీడాకారుడిని మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర ప్రసాద్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు, ఏ.వో. యాజమనేని శశాంక్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**







ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్వో ఎం. రాజేశ్వరి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు చింతల చెర్వు కోటేశ్వరరావు గత ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకం కోసం చెల్లించిన వాటా ధనం మాత్రమే తిరిగి అందించారనీ, ప్రభుత్వ హామీ ప్రకారం పథకాన్ని వంద రోజుల్లో నగదు బదిలీ రూపంలో అమలు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు దరఖాస్తు చేసుకోగా, సంబంధిత శాఖ ఓ.ఎస్.డి. కి ఉన్నతాధికారులకు దరఖాస్తు పంపాల్సిందిగా అదనపు కలెక్టర్ సూచించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన తోటకూరి భద్రమ్మ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 56/1లో 9 ఎకరాల 36 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉందని, తన భర్త మరణించినందున సదరు భూమిని తన పేరున బదలాయించా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవోకు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. ఏన్కూరు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన వై. లక్ష్మీ తనకు ఉపాధి హామీ పథకం ద్వారా పశు వుల షెడ్డు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం పుట్టకోట ప్రాంతానికి చెందిన ఎస్.కే. సైదా తనకు ప్రమాదంలో ఎడమ కాలు విరిగిందని, తనకు ట్రై సైకిల్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ప్రకాశ్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ సైదాబీ తాను దివ్యాంగురాలని, తన భర్త చనిపోయారని, తనకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ దీక్ష ఫలించిన రోజు డిసెంబర్ 9 - మాజీ ఎంపీ నామ

**- తెలంగాణ దశను మార్చిన రోజు డిసెంబర్ 9**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆరున్నర దశాబ్దలుగా అనేక దశల్లో జరిగిన పోరాటంలో స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకోవాలని చేసిన ప్రయత్నాల్లో భాగంగా తెలంగాణ ఉద్యమ నేత, స్వరాష్ట్ర సాధకుడు కెసిఆర్ దీక్షఫలించిన రోజు డిసెంబర్,9 అని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నం సాకారం కోసం "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో మలి దశ ఉద్యమాన్ని కెసిఆర్ పతాక స్థాయిగా తీసుకువెళ్లిన్నారని నామ తెలిపారు. నాడు 15 వ లోక్ సభ లో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా వున్నా తాను పార్లమెంట్ లో జరిగిన బిఎసి మీటింగ్ లో తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని మాట్లాడటం జరిగిందన్నారు. దీక్ష పూనిన కెసిఆర్ నిమ్స్ హాస్పిటల్ లో చావు బతుకుల్లో వున్నారని బిఎసి మీటింగ్ లో ప్రస్తావించడంతో పాటు పార్లమెంట్ లో మాట్లాడటం జరిగిందన్నారు. ఆ సమయంలో బీజేపీ తరుపున స్వర్గీయ సుష్మా స్వరాజ్, కాంగ్రెస్ పార్టీ తరుపున పొన్నం ప్రభాకర్, టీడీపీ నుండి రమేష్ రాథోడ్ కూడా నాడు ఎంపీలు గా ఉన్నారన్నారు. వెనుకబడిన తెలంగాణ ప్రాంతం అభివృద్ధి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించడం తో పాటు తెలంగాణ కు జరుగుతున్న అన్యాయం గురించి పార్లమెంట్ లో మాట్లాడుతూ తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టాలని నామ పార్లమెంట్ ను స్థంభింపజేసమన్నారు. అంతే కాకుండా నాడు స్పీకర్ ఫార్మాట్ లో తాను, కెసిఆర్ కూడా రాజీనామా పత్రం అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేసారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఉపందుకోవడంతో పాటు గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించామన్నారు. తెలంగాణ బిల్లు లోక్ సభ లో ప్రవేశ పెట్టినప్పుడు తాను స్వరాష్ట్ర సాధన కొరకు తెలంగాణ రైతు బిడ్డగా తొలి ఓటు వేయడం జరిగిందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యావత్ తెలంగాణ పోరాడడం జరిగిందన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిందని, ఆనాటి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం నేటి తెలంగాణ సమాజం మరువరాదన్నారు.

# ధాన్యం కొనుగోలు రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**
**-నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధరకు కొనాలి**
**-19 వేల రైతుల నుంచి 1,19,952 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**
**-సన్న రకం పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద 38 కోట్ల 84 లక్షలు జమ**
**-కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి**
**-కొనిజర్లలోని ఐ.కె.పి. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, కొణిజర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు, అందుబాటులో ఉన్న టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలింపు, తదితర వివరాలను అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 19 వేల మంది రైతుల నుంచి లక్షా 19 వేల 952 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, లక్షా 18 వేల 220 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు తరలించామని అన్నారు. జిల్లాలో మొత్తం 65 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొరకు గోడౌన్ స్థలం అందుబాటులో ఉందని అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర క్రింద మొత్తం 278 కోట్ల 29 లక్షలు చెల్లించాల్సి ఉండగా, ఇప్పటికి 181 కోట్లు 83 లక్షలు చెల్లించడం జరిగిందని అన్నారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు.సన్న రకం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఖమ్మం జిల్లాలో సన్న రకం వడ్లు పండించిన 12 వేల 441 మంది రైతులకు బోనస్ క్రింద ఇప్పటి వరకు 38 కోట్ల 84 లక్షలు జమ చేశామని అదనపు కలెక్టర్ అన్నారు.ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి వివరాలు రికార్డులో నమోదు చేస్తూ పకడ్బందీగా నిర్వహణ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం రాగానే కాంటా వేసి మద్దతు ధరకు కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు. ధాన్యానికి సంబంధించిన మద్దతు ధర, సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు రైతులకు సకాలంలో జమ అయ్యేలా చూడాలని అన్నారు.ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత, హామాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కల్లూరు డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):



**కల్లూరు పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఉన్న అంబెద్కర్ విగ్రహం వద్ద ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగింది. ఈ సందర్భంగా ఏనుగు సత్యంబాబు,భాగం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమం ఏళ్ళ తరబడి జరిగిన తరువాత మలి దశ ఉద్యమంలో తెలంగాణా ప్రజల మనోభావాలను వారి ఆశయ సాదనకోసం చేస్తున్న పోరాటాన్ని అర్థం చేసుకుని పార్టీ అధినేత గా ఆమె తీసుకున్న నిర్ణయం ప్రజల హృదయాలను గెలుసుకున్న సోనియామ్మ ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుకోవాలని కోరారు.మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణాంతరం 1997లో పార్టీ బాధ్యతలు స్వీకరించి 2017 వరకు ఏక దాటిగా పార్టీని నడిపించిన తీరు అద్భుతం అన్నారు.125 సం.ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ లో ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా కొనసాగింది అంటే పార్టీ ని ఏ తరహాలో నడిపించారో అర్థం చేసుకోవచ్చు అని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో కల్లూరు మండల మార్కెట్ చైర్మన్ బాగం నిరజా ప్రభాకర్ చౌదరి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు,సేవాదల్ మోర్చా నియోజకవర్గం అధ్యక్షులు పాపబత్తిని నగేష్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పరిమి భరత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహా రావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కీసర మోహన్ రెడ్డి, నోటి కృష్ణా రెడ్డి, యాసా శ్రీకాంత్, దారావత్ మోహన్ నాయక్,షేక్ బాజీ, భైర్ల కాంతారావు, నల్లగట్ల పుల్లయ్య, కిషోర్ బాబు, పాగా బాబురావు, మట్టా రామకృష్ణ, సంగం రామకృష్ణ, బొప్పన శ్రీనాద్, రాజబోయిన శ్రీను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.**

# సినీ సంగీత విభావరి కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షులు

**- డాక్టర్ నాగ బత్తిని రవి కి సన్మానం**




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘంటసాల 102వ శతజయంతి సందర్భంగా స్వర సుధ మ్యూజిక్ యూనిట్ వారు నిర్వహించిన ఓహో మేఘమాల సినీ సంగీత విభావరి కార్యక్రమంలో ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగ బత్తిని రవి ని ఘనంగా స్వర సుధ ముఖ్య సలహాదారులు డాక్టర్ శ్రీమతి వనం కృష్ణవేణి , సంస్థ అధ్యక్షులు కొమర్రాజు మాధవరావు , గౌర వాధ్యక్షులు పారుపల్లి సురేష్ , కార్యక్రమ వ్యాఖ్యాత జి రవీందర్ , ఉపాధ్యక్షులు వి.వి రెడ్డి , బిజెపి కుమార్ , కె.వి రమణ , పిన్నెల్లి యాదగిరి లు శాలవతో సత్కరించి సన్మానించారు . ఈ సందర్భంగా వనం కృష్ణవేణి మాట్లాడుతూ కళారాధన కలిగి , కళలకు చేయూతనిస్తు , కళాకారులను ఆదరిస్తు , కళా సంస్థలకు వెన్నుదన్నుగా ఉన్న గౌరవనీయులు డాక్టర్ నాగబత్తిని రవి ని సన్మానించుకోవడం కళలకు అందించే నిజమైన గౌరవం అని కొనియాడారు .

# పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్న అధికారులు

**-పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మండలాధికారులు**

పాలేరు డిసెంబర్09 ప్రజా జ్యోతి



పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ మండల స్థాయి, గ్రామస్థాయిలో ప్రభుత్వ అధికారులు పంచాయతీ ఎన్నికలకు కసరత్తు షురూ చేశారు. ఏ క్షణమైనా పంచాయతీ ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ ఎన్నికలు కావలసిన ఏర్పాట్లు చేస్తున్నారు.తమ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు కూసుమంచి మండలం పరిధిలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను కూసుమంచి మండల పరిషత్ అధికారి వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల పంచాయతీ అధికారి రామచంద్రయ్య, ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. జీళ్ళచెరువు, చేగొమ్మ, కేశ్వాపురం, ముత్యాలగూడెం, ధర్మతండా తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. గదులలో విద్యుత్ సరఫరా ఉందా..? లేదా..? అని పరిశీలించారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనేది చూశారు. పంచాయతీ ఎన్నికలు వార్డుల వారిగా పోలింగ్ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన వార్డులకు సరిపడా రూములు ఉన్నాయా..? లేవా..? అందులో విద్యుత్ సౌకర్యం ఉందా?, తాగునీటి సౌకర్యం అవకాశముందా.? ఏదైనా ఇబ్బందులు ఉన్నాయా..? అనే విషయాలను మండల అధికారులు పరిశీలించారు. స్థానికంగా ఉన్న బిఎల్వోలు, కార్యదర్శులకు పంచాయతీరాజ్ అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. పంచాయతీ ఎన్నికలు ఏ క్షణమైన నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ఈ మేరకు పంచాయతీరాజ్ లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు అందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇప్పటినుంచే పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని అంశాలలో సర్వసిద్ధంగా ఉండాలని మండల అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, స్థానికులు పెంద్ర అంజయ్య పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంప్ ఆఫీసులో సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కేక్ కట్ చేశారు.

## సుబ్లేడ్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**-మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ డిమాండ్**



తిరుమలాయపాలెం, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి :

మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం తిరుమలాయపాలెం ప్రజావాణి లో సుబ్లేడ్ గ్రామం మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ తహసిల్దార్ పివి రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు సుబ్లేడు గ్రామంలో గ్రంథాలయాన్ని గతంలో తొలగించినారు తిరిగి సుబ్లేడు గ్రామంలో యువకులు, చదువుకునే బడి పిల్లలను దృష్టిలో ఉంచుకొని అధికారులు పరిశీలన జరిపి గ్రంథాలయన్ని గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ మాజీ సర్పంచ్ మందండి ఇజ్రాయిల్ వినతి పత్రం అందజేశారు . మందడి ఇజ్రాయిల్ నాయకత్వంలో గ్రామ పెద్దలు జి బాబు, ఎం శ్యామ్, జి దయాకర్, ఐ అచ్చ, భూక్య వెంకన్న, జి లక్ష్మణ్ గండమల్ల దేవయ్య, మెట్టు మధు, తాళ్ల మల్లయ్య, మెట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా

**- సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.**



తిరుమలాయపాలెం, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి :

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెసు సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి. మండల మాజీ ఎంపిపి కొప్పుల అశోక్. నాయకులు మందడి ఇజ్రాయిల్, ఉడుగు ఉపేందర్, షేక్. కరీం, నల్లబెల్లి లింగన్న, ఇస్మాయిల్, శ్రీను, షేక్. నజీర్, రాములు, వెంకటేశ్వర్లు, వీరబాబు తదితరులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి







సంజీవరెడ్డి భవన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ 60 ఏళ్ల తెలంగాణ స్వప్నాన్ని సహకారం చేసి నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తదనంతరం కేక్ కట్ చేసి,స్వీట్స్ తినిపించుకుంటూ బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేశా రు అనంతరం తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదినోత్సవము పురస్కరించుకొని ఖమ్మం నగరం లోని అన్నం సేవా ఫౌండేషన్, అనాథల శరణాలయం నందు సుమారు 300 మంది వృద్ధులకు అనాధలకు వికలాంగులకు మతిస్థిమితం కోల్పోయిన కి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సోనియా గాంధీ ఆనాడు భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణం తర్వాత చిన్న పిల్లలను వేసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ దేశానికి సేవ చేసిన సుస్థిర భారత నిర్మాణానికి పాటుపడుతూ, 60 ఏళ్ల నుంచి తెలంగాణ ఉద్యమం నడుస్తుంది అనేకమంది బలిదానాలు అది చూసి భరించలేక పార్లమెంట్లో తెలంగాణ బిల్లును పాస్ చేసి నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డల ఆకాంక్షను స్వప్నం చేసిన సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను... ఈ కార్యక్రమంలో పాటు జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిపాటి వెంకయ్య, టీపీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, తేజావత్ హుస్సేన్, జిల్లా వై ఎన్ టి యు సి , మహిళా, మైనారిటీ, కిసాన్,సేవాదళ్ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, జిల్లా ఐ ఎన్ టి యు సి ,ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు ఎండీ వై పాషా, గజ్జి సూర్యనారాయణ, మద్దినేని రమేష్, రఘునాధపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుల బాలాజి నాయక్, నగర ఓబీసీ ,మైనారిటీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, ఫజల్ , సంపటం నరసింహారావు, ఎండి మహమూద్, కిలారి అనిల్ కుమార్, దొడ్డా ప్రవీణ్, ఏలూరి రవి కుమార్, జహీర్ భాయ్, కమతం రామక్రిష్ణ, గంగరాజు యాదవ్, రామూర్తి నాయక్,పాషా, సురేష్ నాయక్, నగేష్,అబ్దుల్ అహాద్, ఆలె సాయికిరణ్, అంజనీ కుమార్, బచ్చలికూర నాగరాజు, చల్లా ప్రతిభారెడ్డీ, సుగుణ,భవాని, చంద్రకళ, బోయిన వేణు, యాసబోయిన శ్రీశైలం, రమణ, కోలిపొంగు రమేష్, విప్లవ కుమార్,నాగరాజు, పర్వత శ్రీనివాస్, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత ఉండాలి

**-నిబద్ధతగా లబ్ధిదారుల వివరాలను యాప్ లో ఆన్ లైన్ చేయండి**

**-ఇందిరమ్మ ఇండ్ల వివరాలు ఆన్ లైన్ చేసే ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీవో**

పాలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి





తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రీయ విషయంలో సిబ్బంది ఎలాంటి పోరపాట్లు లేకుండా నిబద్ధతగా పనిచేయాలని కూసుమంచి మండల పరిషత్ అధికారి వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం కొత్తగా యాప్ ను ఏర్పాటు చేయగా, ఆ యాప్ లో లబ్ధిదారుల వివరాలను పొందుపరిచేందుకు ప్రత్యేకంగా పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు లబ్ధిదారుల వివరాలను యాప్ లో ఆన్ లైన్ చేసే ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ప్రారంభం కాగా, సోమవారం కూసుమంచి మండలం లోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఆన్ లైన్ ప్రక్రియను కూసుమంచి ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీవో రామచంద్రయ్య, స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు పరిశీలించారు. జీళ్ళచెరువు, చేగొమ్మ, ధర్మతండా, చౌడేపల్లి తదితర గ్రామాల్లో జరుగుతున్న సర్వేను వారు పరిశీలించారు. జీళ్ళచెరువు గ్రామంలో జరుగుతున్న సర్వేను పరిశీలించిన మండలాధికారులు కార్యదర్శి రాజేష్ తో మాట్లాడారు. ఆన్ లైన్ చేసే ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కచ్చితంగా లబ్ధిదారులు సర్వే కోసం వచ్చిన పంచాయతీ కార్యదర్శులకు కచ్చితమైన సమాచారం ఇవ్వాలని, కార్యదర్శులు అడిగే వివరాలు పూర్తి స్థాయిలో చెప్పాలని సూచించారు. కార్యదర్శులు కూడా కచ్చితంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా ఆన్ లైన్ చేయాలని, నిబద్ధత గా పని చేయాలని సూచించారు. ఇష్టానుసారంగా లబ్ధిదారుల వివరాలను ఆన్ లైన్ చేయోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల దృఢసంకల్పంతో ముందుకు సాగాలి

-కూసుమంచి ఇంచార్జ్ తహసీల్దార్ కరుణ
- కూసుమంచిలో ఘనంగా వికలాంగుల వారోత్సవాలు









పాలేరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి

వికలాంగులు అందరు తమ దృఢసంకల్పంతో ముందుకు సాగాలని కూసుమంచి ఇంచార్జ్ తహసీల్దార్ కరుణ పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ వికలాంగుల వారోత్సవాలు కూసుమంచి మండలం వికలాంగుల మండల అధ్యక్షుడు తోడేటి మల్లికార్జున్ ఆధ్వర్యంలో మండలంలోని వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి సుమారుగా 300 మంది హాజరు కావడం జరిగింది. గేమ్స్ లో గెలుపొందిన వికలాంగులకు తహసీల్దార్ కరుణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి వీరభద్రం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి తహసీల్దార్ కరుణ మాట్లాడుతూ వికలాంగులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల కమిటీ ఉపాధ్యక్షుడు ఇరుగు రంగ, కార్యదర్శి గోపి, కోశాధికారి వీరభద్రం, సహాయ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ముదిగొండ మండల అధ్యక్షుడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు ఉపేందర్, గౌరవ అధ్యక్షులు ఉపేందర్, జిల్లా నాయకులు శ్రీను, జిల్లా మహిళా అధ్యక్షురాలు భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తాటి మురళీకృష్ణకు దక్కిన అరుదైన అవకాశం





-సీసీఆర్, ఎన్జీవో సంస్థ సభ్యులుగా నియామక పత్రం అందజేత..

తల్లాడ, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):

కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జాతీయ ఎన్జీవో సంస్థ సభ్యులుగా కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తాటి మురళీ కృష్ణ నియామకం అయ్యారు. ఈ మేరకు సీ.సీ.ఆర్.సెంట్రల్ కమిటీ మెంబర్, ఐడి కార్డ్ ఇంఛార్జి బింగి. రాజేష్, ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ కోట రవిచంద్ర భూపాల్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో సీసీఆర్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని, ఐడి కార్డ్ అందజేశారు. అనంతరం డిసెంబర్ 9న అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం సందర్భంగా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్, నేషనల్ ఎన్జీవో సంస్థ ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ కోట. రవి చంద్ర భూపాల్, సెంట్రల్ కమిటీ సభ్యుడు బింగి.రాజేష్ ఆధ్వర్యంలో ఖమ్మంలోగల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ పి. శ్రీనివాస రెడ్డిని కలిసి వినతి పత్రాలను సమర్పించారు. అవినీతిపై సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం, అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో వారిని భాగస్వామ్యం చేయడమే అవినీతి నిరోధక వారోత్సవాన్ని పాటించడం యొక్క ముఖ్య లక్ష్యం అని వారు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డ్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి అందించిన వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సభ్యులు జి. రవి కుమార్, డి.నాగయ్య,టి. మురళీ కృష్ణ, ఎస్.కె. నాగుల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉడుగు రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చిన

-టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణ



తిరుమలాయపాలెం, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి :

మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడుగు రామయ్య కుటుంబ సభ్యులు పరామర్శించి నివాళులర్పించిన టి యు డబ్ల్యూ జే (ఐ జే యు )రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంనారాయణ. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడుగు రామయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న రాంనారాయణ గ్రామంలోని ఉడుగు రామయ్య నివాసంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రామయ్య తో ఉన్న అనుబంధాన్ని రామయ్య కుటుంబంతో పంచుకున్నారు ఎంతో నిబద్ధత గల వ్యక్తి, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. ఆయనకు నివాళులర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యులు చెరుకుపల్లి శ్రీనివాస్, పప్పుల శ్రీనివాసరావు, కూరపాటి విజయకుమార్, మేకల నాగరాజు తదితరులు నివాళులర్పించారు.

# ఆర్. కృష్ణయ్య నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ పిలుపు



తల్లాడ, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):

ఈనెల 10వ తేదీన రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ వేయనున్న బీసీ సంఘం జాతీయ నేత ఆర్. కృష్ణయ్య నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఆర్ కృష్ణయ్య అమరావతిలో నామినేషన్ వేయనున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల నేతలు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఏపీ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులందరూ ఈ కార్యక్రమాన్ని హాజరై బీసీల సత్తా చూపాలని అన్నారు. ఆర్. కృష్ణయ్యకు మంచి పదవి రావడం పట్ల ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.